విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

● ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అజీజ్‌ఖాన్

హన్మకొండ : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ అన్నారు. మంగళవారం హనుమకొండ హౌజింగ్ బోర్డు కాలనీలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ సింగ్ జయంతిని. జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి అజీజ్‌ఖాన్, ఒలింపిక్ అసోషియేషన్ అర్గనైజింగ్ సెక్రటరీ కందుల సృజన్‌కాంత్, సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.మత్యాస్ రెడ్డి, డైరెక్టర్ సునీత రెడ్డి మూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.మత్యాస్ రెడ్డి పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి, బహు బాషా శాస్త్ర వేత్త, చరిత్ర కారుడు, గొప్ప సంఘ సంస్కర్త గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని బీఆర్ఎస్ నాయకులు, హనుమాన్‌నగర్ వాసులు ఘనంగా జరుపుకున్నారు.


హన్మకొండ: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అజీజ్‌ఖాన్

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు, కాలనీ వాసులు పూలమాల వేసి నివాళి అర్పించారు. మొట్ల మనోహర్, సాధుల రఘుపతి, కుమార్ రెడ్డి, ఉదయ్ కిరణ్, శ్రవణ్, రాజ్ కుమార్, పాల్గొన్నారు.

రామన్నపేట : వరంగల్ ములుగు రోడ్డులోని ఎల్బీ కళాశాలలో మంగళవారం మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ. డీ.హెచ్.రావు మాట్లాడారు. ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : క్రీడలతోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గ జంక్షన్ నుండి ఓ సిటీ స్టేడియం వరకు స్పోర్ట్స్ ర్యాలీ నిర్వహించారు. లయన్స్‌క్లబ్ కాజీపేట ర్యాలీలో పాల్గొన వారికి పండ్లను పంపిణీ చేశారు. వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, నాగరాజు, మనోహర్, ఇక్బాల్ పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్: యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. కార్యక్రమంలో కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ సవితాజ్యోత్స్న, ఫిజికల్ ఎడ్యూకేషన్ ప్రిన్సిపాల్ భాస్కర్, కేయూ అభివృద్ధి అధికారి ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి, అడ్జెంట్ ఆచార్యులు పాల్గొన్నారు.

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని నేషనల్ స్పోర్ట్స్‌డేను నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజారెడ్డి, ఫిజికల్‌డైరెక్టర్ డాక్టర్ జె సోమన్న ధ్యాన్‌చంద్‌కు పూలమాలలువేసి నివాళులర్పించారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకిచ్చిన మాట మరచిన కేసీఆర్


ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న రాజు

హన్మకొండ : తెలంగాణ వస్తే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం ఉండదని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మరిచాడని బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు విమర్శించారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు బహుజన్ సమాజ్ పార్టీ శనిగరపు రాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ 9 ఏళ్లగా అధికారంలో కొనసాగుతున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయకుండా, సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ నాయకులు మంజుల మణి, నితీష్, ఎండీ.మినాజ్, బొట్ల నితిన్, వినయ్ సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్


క్రీడను ప్రదర్శిస్తున్న చిన్నారులు

హసన్‌పర్తి: విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకున్నప్పుడే లక్ష్యాన్ని చేరుకుంటారని ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని మండలం పెంబర్తి క్రాస్‌లోని ఏకశిల టెక్నో స్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసం, శారీరక ధృఢత్వం చేకూరుతోందన్నారు. రాష్ట, జాతీయస్థాయిల్లో ప్రతిభకనబరిచిన విద్యార్థులను సత్కరించారు. ప్రిన్సిపాల్ సువిజారెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ కె.డి. స్వర్ణరాజ్, జి.రాంప్రసాద్, రవి, దేవేందర్, రాజేందర్, ప్రశాంత్, కల్వశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు

కాశిబుగ్గ : వరంగల్ రైల్వేస్టేషన్ ఆవరణలోని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఎఫ్) స్టేషన్‌లో కాజీపేట రైల్వే హస్పిటల్ వారు మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆర్పీఎఫ్ సిబ్బందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు.

సంక్షిప్త వార్తలు

స్వాతంత్ర్య యోధుల చరిత్రను తెలుసుకోవాలి

హన్మకొండ చౌరస్తా : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన సమరయోధుల చరిత్రను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ రిజ్వాన్ భాషా అన్నారు. ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని డాక్టర్ నేరేళ్ళ వేణుమాధవ్ కళాప్రాంగణంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని, సామాజిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులకు పెయింటింగ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అదజేశారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

హన్మకొండ అర్బన్ : ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని టీడీపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎండీ.రహీమ్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హామీలు అమలు చేయడంలో వైఫల్యాలను నిరసిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యాంసుందర్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బర్ల యాకూబ్, కోశాధికారి కాగితాల జయశంకర్, కార్యదర్శులు హరిదాస్యం సురేష్, మాడగాని మనోహర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొంగర ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ నరేష్ కుమార్ నామినేషన్ దాఖలు

ఖిలా వరంగల్: సెప్టెంబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో మంగళవారం హైదరాబాద్ కోఠిలోని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయంలో వరంగల్ ఫోర్ట్‌రోడ్డుకు చెందిన ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ వేములపల్లి నరేష్‌కుమార్ కౌన్సిల్ మెంబర్‌గా నామినేషన్ దాఖలు చేశారు.

కౌన్సెలింగ్‌తో సమస్యల పరిష్కారం

హసన్‌పర్తి: భార్య,భర్తల మధ్య నెలకొన్న సమస్యలను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కేస్ వర్కర్ వినీల అన్నారు. రెండో డివిజన్ గుండ్లసింగారంలో సఖీ వన్ స్టాప్ కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. వివరాలకు ఫోన్ నంబర్ 0870-2452112కు సంప్రదించాలన్నారు.

గణితంపై పట్టు సాధించేలా కృషి చేయాలి



మామునూరు: ఉపాధ్యాయులు సామర్థ్యాలను పెంచుకుని విద్యార్థులకు గణితంపై పట్టు సాధించేలా కృషి చేయాలని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ అన్నారు. టీఎస్ఎస్పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనిధి శర్మ అధ్యక్షతన ఈనెల 29, 30న రెండు రోజుల పాటు జరగనున్న గణితశాస్త్రంపై 116 ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమైంది.

సమావేశంలో డీఎస్పీ బిక్షపతి, ఏఎంఓ సారయ్యనాయక్, ఆర్పీలు అజీజ్ ఆనంద్ మోహన్, లోకేష్, పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు బాషా దినోత్సవం

హన్మకొండ అర్బన్ : నగరంలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

మడికొండ: గత సంవత్సరం మార్చి 3న సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని పీఆర్‌టీయు రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య డిమాండ్ చేశారు. తాజాగా జిల్లాల నుంచి వివరాలు తెప్పించుకొని డీఎస్సీ ప్రకటన చేయాలని చంద్రయ్య డిమాండ్ చేశారు.

హన్మకొండ అర్బన్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22 వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డీవైఎఫ్ఐహనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవా రం అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతిపత్రం అందజేశారు.

కళాకారుల జీవితాల్లో వెలుగులు

హన్మకొండ కల్చరల్ : కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జేబీ కల్చరల్ సోసైటీ అధ్యక్షులు జడల శివ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగులకు 30 శాతం పీఆర్సీ పెంచుతూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మంగళవారం వరంగల్‌లోని గోపాలస్వామి గుడి జంక్షన్‌లో సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

కిరణ్‌గౌడ్‌కు టికెట్ కేటాయించాలి

కేయూ క్యాంపస్ : పరకాల నియోజకవర్గ స్థానానికి కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసిన కేయూ పార్ట్‌టైం లెక్చరర్, ఆల్ యూనివర్సిటీస్ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సోల్తికిరణ్‌గౌడ్‌కు టికెట్ కేటాయించాలని మంగళవారం సుధగాని మధు డిమాండ్ చేశారు. కేయూ గేట్‌వద్ద నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

విద్యారణ్యపురి: ఉపాధ్యాయులు ఉన్నతి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యలను పెంచాలని జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్ కోరారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో పలు శిక్షణ కేంద్రాలన సందర్శించి మాట్లాడారు.కోర్సు డైరెక్టర్లు, రిసోర్స్ గ్రూపుల ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు.

దేవాలయ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

వరంగల్ చౌరస్తా : వరంగల్ నడిమధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమితుడైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం పాలకమండలి ప్రతినిధులు మంగళవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను కలిశారు. 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనీల్ కుమార్ బీఆర్ఎస్ నాయకుడు చింతాకుల సునీల్ ఆధ్వర్యంలో పాలక మండలి ప్రతినిధులుకలిసి శాలువాలు, పుష్పగుచ్చాలతో ఎమ్మెల్యే సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని పలు ప్రతిపాదనలు ఎమ్మెల్యేకు అందచేశారు. గుట్టపైకి రోడ్డు మార్గాన్ని, అదేవిధంగా గుట్టపైకి లిఫ్ట్ మార్గాన్ని మండపం నిర్మాణానికి నిధు మంజూరీ చేయాలని కోరారు.

విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి

వరంగల్ స్పోర్ట్స్: విద్యార్థులు మండల, జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయిలో రాణించాలని ఎంఈఓ రామకృష్ణ రాజు అన్నారు. పాఠశాల క్రీడల సమాఖ్య హనుమకొండ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు మంగళవారం లష్కర్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ మైదానంలో జరిగాయి. అండర్-14, 17 బాలబాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాలలో నిర్వహించిన ఎంపికలను హనుమకొండ ఎంఈఓ రామక్రిష్ణ రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు.

ఘనంగా రామ్మూర్తి జయంతి వేడుకలు

కేయూ క్యాంపస్ : హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాలలో తెలుగు వ్యవహారికభాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి 160వ జయంతి సందర్భంగా మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. రామ్మూర్తి చిత్రపటానికి ప్రిన్సిపాల్ అయిలయ్య పూలమాలలువేసి నివాళులర్పించారు.

ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

ఎంజీఎం : తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, ఆరోగ్య ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు రాకేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎఎన్‌ఎంలను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ గత 15 రోజులుగా తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్‌యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్ష శిబిరాన్ని రాకేశ్ రెడ్డిమంగళవారం సందర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు.

శంఖారావానికి తరలిరావాలి

మడికొండ : పద్మశాలి శంఖారావం సభకు కులబంధువులు ప్రతి ఒక్కరూ భారీ సంఖ్యలో తరలిరావాలని సంఘం అధ్యక్షుడు నామని కుమారస్వామి పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 4న పద్మశాలి శంఖారావం పోస్టర్‌ను మంగళవారం మడికొండలోని పద్మశాలి భవణంలో సంఘం సభ్యులు ఆవిష్కరించారు.

జన్ను ప్రిన్సీకి అభినందనలు

దేశాయిపేట : దేశాయిపేటలోని తోళ్ల పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న జన్ను యోహోషువ కూతురు ప్రిన్సీ కన్వీనర్ కోటాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిందని ట్యానరీ లెదర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొత్తూరి యాకేందర్ తెలిపారు. యూని యన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో యూనియన్ వ్యవస్థాపకులు, జకార్య ప్రిన్సీని ఘనంగా సన్మానించారు.

మానసిక రోగి ఎంజీఎంకు తరలింపు

ఖిలా వరంగల్: శంభునిపేట గిరిప్రసాద్ నగర్‌కు చెందిన ఎండి సాబీర్(60) మతిస్థిమితం సరిగా బాధపడుతున్నాడు. కాలుకు పుండు కావడంతో మంటను తాళలేక మంగళవారం మధ్యాహ్నం దూపకుంట రోడ్డులోని ఓ వ్యవసాయ భావిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలని వెళ్లాడు. స్థానిక రైతులు అతన్ని కా పాడి మిల్స్‌కాలనీ పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మిల్స్ కాలనీ పోలీసులు వివరాలు సేకరించి ఆనారోగ్యంతో ఉన్న వృద్ధుడు సాబీర్‌ను అతడి కుమారుడికి అప్పగించారు. కుమారుడు వెంటనే వృద్ధుడిని ఎంజీఎంకు తరలించారు.

క్లుప్తంగా

వీసీకి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



కేయూ క్యాంపస్: రాఖీపౌర్ణమిను పురస్కరించుకొని మంగళవారం బ్రహ్మకుమారీలు పలువురు కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య తాటికొండ రమేష్‌కు రాఖీలు కట్టారు. మెమోంటోను అందజేశారు.రాఖీలు కట్టిన వారిలోబ్రహ్మకుమారీలు శ్రీదేవి ,అనూషాలక్ష్మి,బ్రహ్మకుమారులు లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 30న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. రామన్నపేట, రామా టాకీస్, రాజీవ్‌గాంధీ విగ్రహం , బట్టల బజార్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపి వేయనున్నట్లు ఒక ప్రకటనలో వివరించారు.

వరంగల్ రూరల్ ఆర్ఓగా మసియొద్దీన్

వరంగల్: వరంగల్ జిల్లా రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా మహ్మద్ మసీయుద్దీన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు.

ఆర్థిక సాయం

మామునూరు : టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌కు చెందిన రిటైర్డ్ ఏఆర్ఎస్సై గడ్డం ఎల్లగౌడ్(62) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న టీఎస్ఎస్పీ రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు రంగరాజు ప్రకాశ్, ఇనుగాల జోగిరెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలుఆర్థిక సాయం చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు చలమల్ల సత్తయ్య, కోశాధికారి కత్తి సమ్మయ్య, జి.కుమారస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ.సర్వర్, సారయ్య పాల్గొన్నారు.

సీఐ వీఆర్‌కు అటాచ్

వరంగల్ క్రైం : వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని అర్బన్ మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఉస్మాన్ షరీఫ్‌ను వీఆర్‌కు అటాచ్ చేస్తూ వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు వేటు వేసినట్లు సీపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కేసులను ఉపసంహరించుకోవాలి

కేయూ క్యాంపస్: సూర్యాపేట జిల్లాలోని జానయ్యయాదవ్ ఎమ్మెల్యే టికెట్ అడిగినందుకు ఆయనపై అక్రమ కేసులు పెట్టించారని ఆయా కేసులు ఉపసంహరించుకోవాలని కాకతీయ యూనివర్సిటీ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2018లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి గెలుపునకు జానయ్య యాదవ్ ఎంతో కృషిచేశారని ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ అడిగినందుకు ఆయనపై పలు అక్రమ కేసులు పెట్టించడం శోచనీయమన్నారు.

ఆందోళనకు మద్దతు

ఎంజీఎం : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టిన ఏఎన్ఎంల ఆందోళనకు మంగళవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సమ్మె శిబిరంలో పాల్గొని వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు నెహ్రూచందు, ఏఎన్ఎంలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి

ఖిలా వరంగల్: ప్రజలందరు సోదరుభావంతో కలిసి మెలిసి జీవించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ సూచించారు. రక్ష బంధన్ పురస్కరించుకుని మంగళవారం వరంగల్ ఫోర్ట్‌రోడ్డు శివనగర్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ మహిళా కార్యదర్శి రేణుక, బండి సుజాత, తల్లా సావిత్రి ఆధ్వర్యంలో రక్ష బంధన్ కార్యక్రమాన్నినిర్వహించారు. కార్యక్రమంలో ఎరుకుల రఘునారెడ్డి, కునుకుంట్ల రంజిత్, మార్టిన్ లూథర్, రేణుక, బండి సుజాత, సావిత్ర ఉషా, పాల్గొన్నారు.

కోచ్‌ల సంఖ్య పెంచాలి

కాశిబుగ్గ : సామాన్య, మధ్య తరగతి ప్రజలు అధికంగా ప్రయాణించే రైళ్లల్లో జనరల్ కోచ్‌ల సంఖ్య పెంచాలని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం వరంగల్ జిల్లా కమిటీ అధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలిపి స్టేషన్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. స్టేషన్లలో రైళ్ల లాగు సమయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, న్యూడెమోక్రసీ నాయకులు బాలరాజు, సురేష్, సుమన్, హరిబాబు, రంజిత్, విష్ణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యమిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

● వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడల పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. హసన్‌పర్తిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువుకు ఎంతైతే ప్రాధాన్యత ఇస్తున్నారో.. క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎంఈఓ రాంకిషన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేణుకుంట్ల సునీత, కార్పొరేటర్ శివకుమార్, పీఏసీఎస్ చైర్మన్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, రమేష్ ,బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.


పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

2 నుంచి స్మారక నాటకోత్సవాలు

హన్మకొండ కల్చరల్ : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతి కశాఖ, చలనచిత్రాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి మూడు రోజుల పాటు పందిళ్ల శేఖర్ బాబు స్మారక నాటకోత్సవాలు నిర్వహిస్తున్నామని నాటకోత్సవ కమిటీ అధ్యక్షుడు వనం లక్ష్మికాంతరావు, ప్రధానకార్యదర్శి ఆకుల సదానందం తెలిపారు. సోమవారం హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్స్‌లో నాటకోత్సవాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్‌గార్డెన్స్‌లోని నేరేళ్ల వేణుమాదవ్ కళాప్రాంగణంలో జరిగే కార్యక్రమాల్లో కళాకారులకు సన్మానం, నాటక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు పురుషోత్తమరావు, శ్రీనివాస్, బాలాజీ, చక్రపాణి, సంజీవరెడ్డి బాబు, రవీందర్ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

వెలంకణ్ణిమాత ఉత్సవాలు ప్రారంభం


వెలంకణ్ణిమాత పుణ్యక్షేత్రం

కాజీపేట రూరల్ : స్థానిక డీజిల్‌కాలనీలోని వెలంకణ్ణి ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో మంగళవారం వెలంకణ్ణిమాత మహోత్సవాలు ప్రారంభమయ్యాయి ఆల యం విచారణ గురువు ఫాదర్ ఎం. జయపాలు మాట్లాడుతూ ప్రతి ఏటా మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు ఈ మహోత్సవాలు జరుగుతాయి తెలిపారు. మంగళవా రం సాయంత్రం ఫాదర్ డి.రాజారెడ్డి, ఫాదర్ ఇన్నయ్య ఆధ్వర్యంలో విజయపతాకావిష్కరణ దివ్యపూజ చేసి నవదిన ప్రార్థనలు ప్రారంభించారు. వివిధ జిల్లాల నుంచి అన్ని మతాల వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వెలంకణ్ణిమాత దీవెనలు పొందుతారన్నారు. ముఖ్యంగా సంతానం లేని మహిళలు మరియమాతను వేడుకుంటే సంతానం కలుగుతుందని తెలిపారు.